

# యావగింపూ యెందుకు పుట్టావ్?

పోలాప్రగడ జనార్దనరావు

దేశపాండేకి చిన్నప్పటినుంచి కొన్ని పనులన్నా, కొన్ని రూపాలన్నా, మరి కొన్ని పదార్థాలన్నా, కొన్ని వ్యాధులన్నా గిట్టదు. కిట్టదు సరికదా పరమ చిరాకు. పేరు తలిస్తే చాలు చిందులు. కారణం ఏమిటంటె 'యిది' అని నిక్కచ్చిగా చెప్పలేడు. చేపలు పట్టడం యిష్టమే కాని ఆ చేపల్ని వండితే పరమ అసహ్యం. నుదురు" విశాలంగా వున్న స్త్రీకి వైధవ్యం తొందరగా ప్రాప్తిస్తుందని యెవరో చెప్పారు. దాంతో అలాటి ఆడపిల్లంటే పరమ భయం. చుట్టాల పెళ్ళిళ్ళకు వేటికెళ్ళినా పెళ్ళి కూతురు నుదురు పెద్దగా వుంటే పెళ్ళి కొడుక్కి మనస్సులో అంత్యక్రియలు చేసేవాడు. అతని ఆఫీసరు, చర్మ వ్యాధివున్న వాడ్ని వాడిబాబును, వాడి అమ్మను కూడా క్షమించలేడు.

పాండేకి కళ్యాణం చేద్దామని సంప్రదింపులకి దిగారు పెద్దలు ఎన్ని సంబంధాలు చూసినా తన యెలర్జీల లిస్టులో కొన్ని ఆ పెళ్ళి కూతురుకిగాని, అటు సంబంధించిన వాళ్ళలో కాని వుండనడంతో పెళ్ళికి విముఖత చూపించాడు. దాంతో పెద్దలకి విసుగెత్తి అతని ఖర్మకి అతన్ని వదిలేసి పెళ్ళి కార్యానికి ఫుల్‌స్టాప్ పెట్టి చేతులు కడుక్కున్నారు.

మిత్రుడి ప్రోద్బలంతో ఆఖరికి డాక్టర్ దేవగాంకర్ కూతుర్ని చూసుకుందుకి వెళ్ళారు. దేశపాండేలో ఈ మధ్య కొన్ని యెలర్జీలు వయస్సుతో పాటు రాజీపడి దగ్గరకు రమ్మంటే రామంటే రాము అని దూరాన్నుంచే అప్పుడప్పుడు తొంగి చూడ్డం మొదలెట్టాయి. మరి కొన్ని భీష్మించు కూర్చొని మనస్సులో మూలగా దాక్కొని అప్పుడప్పుడు తొంగి చూసి మనస్సుని కాటేసి విషపూరితం చెయ్యడం మాత్రం మానలేదు.

మరి కొన్ని పెళ్ళి కూతురికి లేకపోతే చాలు అటువైపు వాళ్ళకివున్నా ఫరవాలేదు అని సంపెట్టుకున్నాయి.

మృణాళిని అందంగానేవుంది. నుదురు చిన్నగానేవుంది. (ఒత్తుగావున్న జుట్టు అందంగా నుదురు మీద దువ్వడం మూలాననేమో). వాళ్ళ నాన్నగారు యెంతో పలుకుబడి కలవారు. మంచి సాంప్రదాయమైన కుటుంబం, యేకళనున్నాడో దేశపాండే వివాహానికి ఒప్పుకున్నాడు. చిన్న అనుమానం తీర్చుకోబోయాడు మిత్రుడితో... "డాక్టరంటున్నావు వాళ్ళ నాన్నగార్ని... లిటరేచర్‌లోనా? "

"దేంట్లోనో దాంట్లో లిటిగేషనులో... దేంట్లో అయితే నీ కేమిట్రా ... నీకొక్కావలసింది ఆ అమ్మాయా? ఆ అమ్మాయి బాబా? "

మిత్రుడి మందలింపుతో మరేం మాట్లాడలేదు పాండే. వివాహానికి ఓ. కె. అన్నాడు. పెద్దలు తాంబూలాలు పుచ్చుకున్నారు. పిల్లలు తలలూపారు. శ్రావణ మాసంలో ముహూర్తం పెట్టారు. ముహూర్తానికి యింకా కొన్నాళ్ళువుంది. తరచు కాబోయే దంపతులు కలుసుకుంటూ ఒకళ్ళ అభిప్రాయాలు ఒకరు తెలుసుకుంటూండే వారు పాండే మిత్రుడు యెప్పటి కప్పుడు జాగ్రత్త పడుతూవున్నాడు. కాబోయే మావగారి గురించి మృణాళిని కూడా చెప్పాడు ఈ జాగ్రత్త గురించి.

> "ప్రహ్లాదుడు ఏడవ ఏటనే పరస్త్రీలను తల్లిగా భావించడం నేర్చుకున్నాడు"
> దీనిపై శ్రీ చలం వ్యాఖ్యానిస్తూ "ఏడేళ్ల ప్రాయంలో పరస్త్రీలు తల్లిగాకాక ఇంకెలా కనిపిస్తారు?" అని ప్రశ్నించారు.

"మన ఫ్రెండు మలాత్కర్‌కి వంట్లో బాగుండలేదురా డాక్టర్ దగ్గరకి వెళ్లొస్తానురా పాండే" అన్నాడు మిత్రుడు.

నేనూ వస్తా"

"వద్దు నీకు అక్కడికి వస్తే అంతా చిరాకే"

"ఫరవాలేదు. యిది వరకు పాండేకాదు వీడు. మృణాళిని నన్ను పూర్తిగా మార్చేసింది"

వద్దంటున్నా వినకుండా మిత్రుడి కూడా బయలుదేరాడు. "నువ్వు నన్ను యేమీ ప్రశ్న లెయ్యకుండా రావాలి తెలిసిందా" అంటూ దారి తీశాడు మిత్రుడు. పాండేను విజిటర్స్ రూమ్‌లో కూర్చో పెట్టి వెళ్ళాడు. కొంత విరామం పాండేను పక్కవాళ్ళతో సంభాషణకు దింపింది.

"ఈ డాక్టరు దేంట్లో స్పెషలిస్ట్ అంటే?

"అమ్మో మీకు తెలియదా? మీరు అందుకే వచ్చారనుకుంటున్నాను. ఈయన చర్మ వ్యాధుల స్పెషలిస్టు". వాంతి రాబోయి ఆగింది. మృణాళినికిచ్చిన వాగ్దానం గుర్తొచ్చి డోకడం మానేశాడు.

"అన్నట్టు ఈయన అపాయింట్‌మెంట్ తీసుకుంటే కాని చూడరట. ముందుగా తీసుకుంటే డైరెక్టుగా వెళ్ళొచ్చు. మేం తీసుకోకే ఈ ఖర్మ...అన్నట్టు మీరు తీసుకున్నారా?"

తన్ను తోటి పేషంటుకున్న వాడితో లు వల్చేయాలనుకున్నాడు...యింతలో మరో ప్రశ్న.

> చాలా మంది యాత్రికులు తాజమహల్‌ను, ఆగ్రా కోటను చూడటానికి ఆగ్రా వెళతారు. అలాగే కుతుబ్ మినార్‌ను, ఇందిరాగాంధీని చూడాలని ఢిల్లీ వస్తారు.
>
> —ఇందిరాగాంధీ !

"అన్నట్టు ఈయన మీకు తెలుసా?"

ఆ అపరిచితుని ప్రశ్నకు వాడ్ని అప్పడంలా నమిలేద్దామనుకుంటూండగా మృణాలిని అక్కడకు రావడం, పాండే ముఖం మీద ఒక చిరునవ్వు పారెయ్యడం, కాంపౌండర్ అందించిన సెల్యూట్‌ని అందుకోవడం, డాక్టర్‌గారి గదిలోకి వెళ్ళడం సినిమాలా జరిగి పోయాయి

అపాయింట్‌మెంట్ తీసుకుంటే అదే సుఖం" అంటూ గొణుక్కుంటున్న ప్రక్కవాడి గొణుగుడికి యిహలోకంలోకి వచ్చి మృణాలినికి లోపలి యెందుకెళ్ళిందో వూహించుకొని జుగుప్సతో యింటికి చేరుకొని పెళ్ళి వద్దని భీష్మించుకూర్చున్నాడు పాండే! కారణం తెలియక యింట్లో వాళ్ళు కంగారు పడ్డారు.

"డాడీ ఆ పాండే వుత్త అనుమానపు మనిషి. యలర్జిలియన్ సైక్‌లోపీడియా. అతన్ని చేసుకున్న యే ఆడది సుఖపడలేదు. నీ దగ్గరకు వచ్చాడంటే యేదో విశేషముండే వుంటుంది" అన్న మృణాలిని మాటలు పాండేకు తెలియవు పాపం.


ప్రజాతంత్రలో ప్రకటనలు

మీ వ్యాపారాభివృద్ధికి

దోహదంచేస్తాయి.